# క్రై కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 107 ప్రకాశం, శనివారం 17- 01 - 2026 పేజీలు : 4 వెల. 2 /-







## విపరీతంగా పెరిగిన చికెన్ ధరలు



**క్రైమ్ కౌంటర్ న్యూస్...ప్రకాశం జిల్లా....** ప్రకాశం జిల్లా వ్యాప్తంగా శుక్రవారం చికెన్, మటన్ ధరలు భారీగా పెరిగాయి. సంక్రాంతి పండుగ సందర్భంగా కనుమ రోజున మాంసం విక్రయాలు జోరుగా సాగాయి. ఒంగోలులో చికెన్ కేజీ రూ. 380, మటన్ కేజీ రూ. 1200కు చేరింది. గతంతో పోలిస్తే ధరలు పెరిగాయని కొనుగోలుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.....

## ఫ్రెండ్లీ యూత్ కలుగోల శాంభవి సంక్రాంతి ఉత్సవాలు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**పట్టణంలోని లతా హాల్ సెంటర్ లో ఫ్రెండ్లీ యూత్ వడ్డిపాలెం ఆధ్వర్యంలో పల్లపు చిట్టి బాబు, పల్లపు కొండలరావు నిర్వహణలో ఘనంగా నిర్వహించిన కలుగోల శాంభవి సంక్రాంతి ఉత్సవాలు కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా .ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే గారికి ఫ్రెండ్లీ యూత్ సభ్యులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. సంప్రదాయ పద్ధతిలో పూలమాలలు వేసి, ఆత్మీయంగా ఆహ్వానించారు.ఉత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక మరియు సంప్రదాయ కార్యక్రమాలు యువతను సమాజానికి దగ్గర చేస్తాయని అన్నారు. ఫ్రెండ్లీ యూత్ సభ్యులు సమైక్యంగా ముందుకు వచ్చి భక్తి, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. యువత ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్లీ యూత్ సభ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువతతో




పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సంక్రాంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఆయన హాజరుతో కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ లభించింది.

## శ్రీ అంకమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ దంపతులు



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని కనుమ పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ సతీమణి సరిత లు శుక్రవారంఅమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరిట ఆలయ అర్చకులిచే ప్రత్యేక పూజ చేయించారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు, అమ్మవారి శేష వస్త్రం, వేద ఆశీర్వచనం దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనుమ పండుగ రోజు అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అమ్మ వారి ఆశీస్సులు కూటమి ప్రభుత్వానికి, కందుకూరు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కార్తీక్, విద్య మౌలిక వసతుల కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, గుర్రం మధు,చక్కా వెంకట కేశవరావు, ఇస్కాల మధు, రవ్వా శ్రీనివాసులు, పాదర్తి మణి, అనుమాల శెట్టి శ్రీకాంత్, న్యాయవాది బుచ్చయ్య గుప్తా, మౌనిక స్టూడియో అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అంకమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్** ,ప్రజల ఇలవేల్పు శ్రీ అంకమ్మ తల్లి అమ్మవారిని కనుమ పండుగ సందర్భంగా ఎమ్మెల్యే శఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలకగా. పండితులు వేదమంత్రాల నడుమ ఆయనను గుడిలోనికి తీసుకువెళ్లారు. కుమారులు అవినాష్, సందీప్, పార్టీ నేతలతో కలిసి అమ్మవారికి ఎమ్మెల్యేకు ప్రత్యేక పూజలను చేశారు. ఆయన కుటుంబ సభ్యులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఆలయానికి వచ్చిన భక్తులతో ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడి సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. కనుమ పండుగ సందర్భంగా ఈ సాయంత్రం ఆలయం వద్ద జరిగే పారువేట ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేయాలని ఈవో కార్తీక్ కు సూచించారు.ఈకార్యక్రమంలో కొడాలి కోటేశ్వరరావు, పిడికిటి వెంకటేశ్వర్లు, మంచిరాజు మురళీమోహన్, మురారిశెట్టి వెంకట సుధీర్, చక్కా కేశవ, గుర్రం అల్లూరయ్య, కోట నరసింహం, కోట కిషోర్, చీదేళ్ల పిచ్చయ్య, చీదెళ్ళ వేణు, కంకణాల వెంకటేశ్వర్లు, వలేటి వెంకటేశ్వర్లు, ముచ్చు వేణు, ముప్పవరపు వేణు నల్లూరి సూరి నారాయణ నల్లూరి సూర్యనారాయణ, శివరామకృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలకు తరలిరండి - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** టిడిపి వ్యవస్థాపకులు,స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే వర్ధంతి వేడుకలకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. పట్టణంలోని వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించిన తక్కువ కాలంలోనే అధికారంలోకి వచ్చి, ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకునేలా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన చరిత్ర స్వర్గీయ ఎన్టీఆర్ దేని పేర్కొన్నారు. సినీ రంగంలో రారాజుగా వెలుగొందారని, అందుకనే ఆయన్ను తెలుగు ప్రజలు ఆరాధ్య దైవంగా ఇప్పటికీ భావిస్తున్నారని అన్నారు. ప్రతి ఏడాది లాగే ఈసారి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ 30 వర్ధంతి వేడుకలను కందుకూరు పట్టణంలో ఈ నెల 18వ తేదీ ఆదివారం పెద్ద ఎత్తున నిర్వహించబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. ఉదయం 9 గంటలకు స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం, అక్కడి నుంచి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఫంక్షన్ హాల్ లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆపద సమయాల్లో రోగుల ప్రాణాలు కాపాడేందుకు రక్తం అవసరమవుతుంది కాబట్టి, నాయకులు, కార్యకర్తలు, యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాల భాగస్వామ్యం కూడా ఉంటుందన్నారు. కార్యక్రమం అనంతరం భారీ అన్నదానం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, నాయకులు,



కార్యకర్తలు, అన్నగారి అభిమానులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పూరిమెట్ల గురునాథం, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, చిలకపాటి మధుబాబు, ఉప్పుటూరు శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, రాయపాటి శ్రీనివాసరావు, రవిచంద్ర, నరేంద్ర ముచ్చు శ్రీనివాసరావు, ఉన్నం వీరస్వామి,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అందరికీ ఆరు విడతల డీఏ బకాయిలు చెల్లించాలి



**క్రైం కౌంటర్ న్యూస్ :** విజయవాడ (గాంధీనగర్), జనవరి 16: డీఏ బకాయిల చెల్లింపుల్లో అసమానతలు, సాంకేతిక ఇబ్బందులను తొలగించాలని పీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాజీ పఠాన్, రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. 2018-19 ఏడాదికి డీఏ బకాయిలను సంక్రాంతి కానుకగా ఈ నెల 14న నాలుగు లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులకు సుమారు రూ.1100 కోట్లు విడుదల చేయడంపై శుక్రవారం వారు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం ఆరు విడతల బకాయిల నగదు చెల్లింపులు ఒక్కొక్కరికీ ఒక్కో విధంగా చెల్లించారన్నారు. ఇటువంటి అసమానతలు తొలగించి అందరికి ఆరు విడతల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# సేల్ అగ్రిమెంట్‌కు స్టాంప్ డ్యూటీ అక్కర్లేదు

**క్రైం కౌంటర్ న్యూస్ :** న్యూఢిల్లీ, జనవరి 16 : ఏళ్ల తరబడి అద్దెకు ఉంటున్న ఇంటిని కొనుగోలు చేయడానికి యజమానితో ఒప్పందం చేసుకుంటే ఆ ఒప్పందాన్ని సేల్‌డీడ్‌గా పరిగణించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఆస్తి కొనుగోలుకు సంబంధించి 'అగ్రిమెంట్ టు సేల్'(విక్రయ ఒప్పందం) కుదుర్చుకున్నప్పటికీ ఆస్తి స్వాధీనం కాకపోతే దానిపై పూర్తిస్థాయి స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఆంధ్రప్రదేశ్ స్టాంప్, రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం.. కేవలం ఒప్పందం జరిగినంత మాత్రాన అది 'కన్వేయన్స్' (ఆస్తి బదిలీ/రిజిస్ట్రేషన్) కిందకు రాదని, దానికి స్టాంప్ డ్యూటీ, పెనాల్టీలు కట్టాల్సిన పనిలేదని స్పష్టం చేసింది. తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వయ్యేటి శ్రీనివాసరావు వర్సెస్ గైనిడి జగజ్యోతి కేసులో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం కీలక తీర్పునిచ్చింది. జగజ్యోతి ఇంట్లో శ్రీనివాసరావు గత 50 ఏళ్లుగా అద్దెకుంటున్నారు. 2009లో తను అద్దెకుంటున్న ఇంటిని రూ.9 లక్షలకు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. రిజిస్ట్రేషన్ విషయంలో వివాదం తలెత్తడంతో శ్రీనివాసరావు కోర్టును ఆశ్రయించారు. అయితే, విచారణ సమయంలో ఒప్పందాన్ని సేల్ డీడ్‌గా భావించి దానికి తగ్గట్టుగా స్టాంప్ డ్యూటీ, పెనాల్టీ కట్టాలని ట్రయల్ కోర్టు, ఏపీ హైకోర్టు ఆదేశించాయి. దీంతో శ్రీనివాసరావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ఆ ఉత్తర్వులను కొట్టివేస్తూ బాధితుడికి ఊరటనిచ్చింది.

## తెలుగు రాష్ట్రాల జల జగడాలపై30న ఉన్నత స్థాయి కమిటీ తొలి భేటీ



క్రైం కౌంటర్ న్యూస్ :అమరావతి, జనవరి 16 ఏపీ, తెలంగాణ మధ్య జలవివాదాల పరిష్కారానికి కేంద్రం ఏర్పాటుచేసిన ఉన్నత స్థాయి కమిటీ ఈ నెల 30న తొలి సమావేశం నిర్వహించనుంది. కేంద్ర జలసంఘం చైర్మన్ అధ్యక్షతన ఢిల్లీలో జరిగే ఈ భేటీలో కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల (కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ) చైర్మన్లు.. ఎన్‌డీడబ్ల్యూఏ చీఫ్ ఇంజనీర్, ఏపీ జల వనరుల శాఖ స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జల వివాద విభాగం చీఫ్ ఇంజనీర్ సుగుణాకర్‌రావు, తెలంగాణ నీటి పారుదల శాఖ సలహాదారు, కార్యదర్శి, ప్రత్యేక కార్యదర్శి, ఈఎన్‌సీ హాజరవుతారు. రెండు రాష్ట్రాల నడుమ నీటి నిర్వహణకు సంబంధించిన కీలక అంశాలను ఆయా ప్రభుత్వాలు అందజేయడం.. కమిటీ చర్చించాల్సిన అంశాలకు సంబంధించిన సమాచారాన్ని కృష్ణా, గోదావరి బోర్డులు సమకూర్చడం.. కమిటీకి సహకరించడానికి ఇతర అధికారులు/నిపుణులను నియమించుకోవడం.. ఈ సమావేశం ఎజెండాగా పేర్కొంటూ కమిటీ సభ్య-కార్యదర్శి, జలసంఘం చీఫ్ ఇంజనీర్ రాకేశ్‌కుమార్ రెండు రాష్ట్రాలకూ తాజాగా సమాచారమిచ్చారు. చైర్మన్ అనుమతితో ఇతర అంశాలను ప్రస్తావించవచ్చని సూచించారు. సంబంధిత వివరాలతో సభ్యులు హాజరు కావాలని కోరారు. రాష్ట్రం నుంచి జల వనరుల శాఖ స్పెషల్ సీఎస్ సాయిప్రసాద్, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్‌సీ నరసింహమూర్తి, అంతర్రాష్ట్ర జల వివాద విభాగం చీఫ్ ఇంజనీర్ సుగుణాకర్‌రావు హాజరవుతారు. మూడు నెలల్లో నివేదిక అందించాలని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేయడంతో ఈ దిశగానే కమిటీ చర్చలకు శ్రీకారం చుట్టనుంది.

## నోబెల్ బహుమతిని డొనాల్డ్ ట్రంప్‌కు అందజేసిన వెనిజులా ప్రతిపక్షనేత కొరినా మచాడో



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 16, వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో తన నోబెల్ శాంతి బహుమతిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అందజేశారు. వైట్ హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన సమావేశంలో ఆమె ఈ అవార్డును అందజేశారు. ఈ సమావేశంలో, మచాడో తన దేశ భవిష్యత్తు గురించి ట్రంప్‌తో చర్చించారు. ట్రంప్‌తో సమావేశం తర్వాత, మచాడో మాట్లాడుతూ, “అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం చాలా బాగుంది. మనం ఆయనను విశ్వసించవచ్చు” అని అన్నారు. ఈ సమావేశంలో ట్రంప్‌నఅబశ్రీశ్రీకు తన నోబెల్ బహుమతి పతకాన్ని బహుకరించినట్లు మచాడో పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దానిని నిజంగా అంగీకరించారో లేదో ఆమె చెప్పలేదు. ఈ భేటీ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇలా రాశారు, “వెనిజులాకు చెందిన మరియా కొరినా మచాడోను కలవడం చాలా గౌరవంగా ఉంది. ఆమె చాలా ఓపిక కలిగిన అద్భుతమైన మహిళ. నేను చేసిన పనికి మరియా నాకు తన నోబెల్ శాంతి బహుమతిని అందజేసింది. ఇది పరస్పర గౌరవానికి అద్భుతమైన ఉదాహరణ. ధన్యవాదాలు మరియా!” అంటూ పేర్కొన్నారు.వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు మరియా కొరినా మచాడో తన నోబెల్ శాంతి బహుమతిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు అందజేశారు. వైట్ హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన సమావేశంలో ఆమె ఈ అవార్డును అందజేశారు. ఈ సమావేశంలో, మచాడో తన దేశ భవిష్యత్తు గురించి ట్రంప్‌తో చర్చించారు. ట్రంప్‌తో సమావేశం తర్వాత, మచాడో మాట్లాడుతూ, “అధ్యక్షుడు ట్రంప్‌తో సమావేశం చాలా బాగుంది. మనం ఆయనను విశ్వసించవచ్చు” అని అన్నారు. ఈ సమావేశంలో ట్రంప్‌నఅబశ్రీశ్రీకు తన నోబెల్ బహుమతి పతకాన్ని బహుకరించినట్లు మచాడో పేర్కొన్నారు. అయితే, ట్రంప్ దానిని నిజంగా అంగీకరించారో లేదో ఆమె చెప్పలేదు. ఈ భేటీ తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియా వేదికగా ఇలా రాశారు, “వెనిజులాకు చెందిన మరియా కొరినా మచాడోను కలవడం చాలా గౌరవంగా ఉంది. ఆమె చాలా ఓపిక కలిగిన అద్భుతమైన మహిళ. నేను చేసిన పనికి మరియా నాకు తన నోబెల్ శాంతి బహుమతిని అందజేసింది. ఇది పరస్పర గౌరవానికి అద్భుతమైన ఉదాహరణ. ధన్యవాదాలు మరియా!” అంటూ పేర్కొన్నారు.కాగా, వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్, మచాడోను వెనిజులా ప్రజలకు అద్భుతమైన, ధైర్యవంతుడైన గొంతుకగా అభివర్ణించారు. సరైన సమయం వచ్చినప్పుడు వెనిజులాలో ఎన్నికలకు ట్రంప్ మద్దతు ఇస్తారని లీవిట్ పేర్కొన్నారు. అయితే, అది ఎప్పుడు జరుగుతుందని ఆమె పేర్కొనలేదు. మచాడో ట్రంప్‌తో ముఖాముఖి సమావేశం కోసం అడిగారని, కానీ ఆ సమావేశం ఏమిటనే దాని గురించి ముందస్తు సమాచారం అందించలేదని లీవిట్ చెప్పారు. అయితే గత సంవత్సరం తాను గెలుచుకున్న నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్‌తో పంచుకోవడానికి మచాడో గతంలోనే ముందుకొచ్చారు. ట్రంప్ చాలా కాలంగా కోరుకుంటున్న గౌరవం ఇది. ట్రంప్‌కు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన గౌరవమైన గత సంవత్సరం తాను గెలుచుకున్న నోబెల్ శాంతి బహుమతిని పంచుకోవాలని మచాడో గతంలో ట్రంప్‌కు ప్రతిపాదించారు. ఇదిలావుంటే, 2024 ఎన్నికల్లో మచాడో పార్టీ గెలిచింది. కానీ అప్పటి వెనిజులా అధ్యక్షులు మదురో దానిని అంగీకరించలేదు. ఇదిలావుంటే, కరేబియన్ సముద్రంలో మరో నిషేధిత చమురు ట్యాంకర్‌ను అమెరికా సైన్యం స్వాధీనం చేసుకున్న తర్వాత మచాడో వాషింగ్టన్‌కు వచ్చారు. దీనికి వెనిజులాతో సంబంధాలు ఉన్నాయని ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. దక్షిణ అమెరికా దేశ చమురును నియంత్రించడానికి అమెరికా విస్తృత ప్రయత్నంలో ఇది భాగం. వెనిజులా రాజధాని కారకాస్‌లోని భారీగా కాపలా ఉన్న కాంపౌండ్ నుండి అమెరికా సైన్యం మదురో, అతని భార్యను అరెస్టు చేసి, మాదకద్రవ్య అక్రమ రవాణా ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తీసుకువచ్చింది.

## ముంబై బిగ్‌బాస్‌గా అవతరించనున్న మహాయుతి.. ఠాక్రేలకు ఎదురుదెబ్బ




క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 16, ముంబై: దాదాపు 25 ఏళ్లుగా బీఎంసీ పై పట్టు సాగిస్తున్న ఉద్ధవ్ నేతృత్వంలోని శివసేనకు ఎదురుదెబ్బ తగిలింది. బీఎంసీ ఎన్నికల్లో బీజేపీ-శివసేన కూటమి ఘనివిజయం దాదాపు ఖాయమైంది. శుక్రవారం సాయంత్రం 8 గంటల వరకూ వెలువడిన ఫలితాల్లో బీఎంసీలోని వార్డుల్లో ‘మహాయుతి’ కూటమి హవా సాగిస్తోంది. మొత్తం 227 వార్డుల్లో బీజేపీ-శివసేన కూటమి 110 వార్డుల్లో ముందంజలో ఉంది. బీజేపీ 84, ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 26 వార్డుల్లో ముందజంలో ఉన్నాయి. శివసేన కూటమి 65 స్థానాల్లో ఆధిక్యత సాగిస్తోంది. మరికొన్ని వార్డులకు లెక్కింపు జరుగుతోంది. దీంతో ముంబై ‘బిగ్‌బాస్‌’గా మహాయుతి కూటమి అవతరించడం దాదాపుగా ఖాయమైంది. దేశంలోని అతి సంపన్నపైన మున్సిపల్ కార్పొరేషన్లలో బృహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఒకటి. బీఎంసీ వార్షిక బడ్జెట్ రూ.74,000 కోట్లకు పైనే ఉంది. మహాయుతి కూటమితో పాటు ఠాక్రే కూటమి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం సాగించాయి. రెండు దశాబ్దాలుగా ఎడమొహం పెడమొహంగా ఉన్న ఠాక్రే సోదరులు ఇటీవల ముంబై ఎన్నికల్లో కలిసి పోటీ చేశారు. బీఎంసీ ఎన్నికల్లోనూ సమష్టిగా బరిలోకి దిగారు. బీఎంసీలోని 227 స్థానాలకు 1,700 అభ్యర్థులు బరిలోకి దిగారు. కారణాంతరాల వల్ల తొమ్మిదేళ్ల నాలుగు నెలల జాప్యంతో ఈ ఎన్నికలు జరుగుతున్నాయి. చివరిసారిగా బీజేపీ ఎన్నికలు 2017లో జరగగా, అవిభక్త శివసేన (ఏక్‌నాథ్ షిండేతో కలిసి) తన పట్టు నిలుపుకొంది.బీఎంసీతో సహా 29 మున్సిపల్ కార్పొరేషన్‌లో మహాయుతి కూటమి గెలుపునకు చేరువకావడంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేసారు. ఎన్డీయేతో రాష్ట్ర ప్రజలకున్న అనుబంధానికి ఇది సంకేతమని అన్నారు. అలెయెన్స్ ట్రాక్ రికార్డు, అభివృద్ధి విజన్‌కు ఇది నిదర్శమని పేర్కొన్నారు. మహారాష్ట్ర ప్రజలకు సామాజిక మాధ్యమం ‘ఎక్స్‌’లో కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహా’ పోల్స్‌లో మార్కర్ పెన్‌ల వివాదం.. రాహుల్ తీవ్ర విమర్శ

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 16, ముంబై: మహారాష్ట్ర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో చెరగని సిరాకు బదులుగా మార్కర్ పెన్‌లు ఉపయోగించడంపై రాజకీయ దుమారం రేగుతోంది. దీనిపై ఇప్పటికే విపక్షాలు తీవ్ర అభ్యంతరం తెలిపాయి. లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ శుక్రవారంనాడు దీనిపై మరింత ఘాటుగా స్పందించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ చర్యను తప్పుపట్టారు. పౌరులను తప్పుదారి పట్టిస్తూ ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు కారణంగానే మన ప్రజాస్వామ్యంపై నమ్మకం సన్నగిల్లుతోందన్నారు. ఈ అంశంపై విపక్షాలు లేవనెత్తిన ఆందోళనలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం ‘ఎక్స్‌’లో తన అభిప్రాయాన్ని కుండబద్ధలు కొట్టారు. ‘ప్రజలను గ్యాస్‌లైటింగ్ చేస్తూ ఎన్నికల సంఘం వ్యవహరిస్తోంది. ఓటు చోరీ దేశద్రోహ చర్య’ అని రాహుల్ తప్పుపట్టారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఏమంది? మున్సిపల్ ఎన్నికల్లో చెరగని సిరాకు బదులుగా మార్కర్ పెన్ వాడారని, ఇందువల్ల ఓటర్ల చేతికి వేసిన ముద్రను తేలిగ్గా చెరిపివేసేందుకు వీలుంటుందని, ఇది బోగస్ ఓట్లకు దారితీస్తుందని పలు విపక్ష పార్టీలు గురువారంనాడు ఆందోళన వ్యక్తం చేశాయి. దీనిపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. మార్కర్ పెన్‌లలో వినియోగించిన చెరగని సిరా నాణ్యతపై విచారణ జరుపుతామని తెలిపింది. ‘ఇంకును ఓటింగ్ సమయంలో వేలిపై వేశారా, లేక ఇది ఆకతాయిల చర్యా అనేది తెలుసుకునేందుకు వీడియోలను పరిశీలిస్తాం’ అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దినేష్ వాఘ్‌మారే చెప్పారు. వివాదం నేపథ్యంలో రాబోయే జిల్లా పరిషత్ ఎన్నికల్లో మార్కర్ పెన్‌లను వాడేది లేదని, తిరిగి చెరగని సిరాను మాత్రమే వాడతామని చెప్పారు.బీజేపీ స్పందన

## ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను కలిసిన ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పిడి డాక్టర్ సయ్యద్ అసిఫ్ ఉద్దీన్



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ప్రభుత్వ విప్, కుప్పం అర్బన్ డెవలప్మెంట్ చైర్మన్, ఎమ్మెల్సీ, డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ను ఒంగోలు ఆంధ్ర కేసరి యూనివర్సిటీ విశ్వవిద్యాలయము పిడి డాక్టర్ సయ్యద్ అసిఫ్ ఉద్దీన్, ప్రకాశం జిల్లా క్రైమ్ కౌంటర్ ఇన్చార్జి కంచర్ల మల్లికార్జున రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

## ముగ్గుల పోటీ విజేతకు బహుమతులు పంపిణీ



క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,సంక్రాంతి పండుగ సందర్భంగా మార్కండేశ్వర స్వామి టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో మార్కండేశ్వర స్వామి గుడి వద్ద ముగ్గుల పోటీలు శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఇంద్రాణి ప్రధాన ఉపాధ్యాయురాలు అనురాధ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రథమ బహుమతి వడ్డీ పోతన లక్ష్మీ గెలుపొందగా దాత జొన్నాదుల మహేష్ కుమార్,.ద్వితీయ బహుమతి చింత గింజల కౌసల్య గెలుపొందగా దాత కందుల మార్కండేయులు , తృతీయ బహుమతి జి. హారిక లక్ష్మీగెలుపొందగా దాత ఆకృతి భాస్కర్ అంద జేశారు .ఈ కార్యక్రమంలో జొన్నాదుల రాఘవయ్య, జొన్నాదుల సురేష్, జొన్నాదుల వంశీకృష్ణ, ఆకృతి బలరాం, ఆకృతి వెంకట రమణమూర్తి మరియు మార్కండేశ్వర స్వామి టెంపుల్ కమిటీ పాల్గొన్నారు.

## లిక్కర్’ గ్యాంగ్‌కు 30 వరకు రిమాండ్ పొడిగింపు

విజయవాడ, జనవరి 16: మద్యం కుంభకోణంలో రిమాండ్ ఖైదీలుగా ఉన్న తొమ్మిది మందికి విజయవాడ ఏసీబీ కోర్టు ఈ నెల 30వ తేదీ వరకు రిమాండ్‌ను పొడిగించింది. విజయవాడ జిల్లా జైల్లో ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చెరుకూరి వెంకటేష్ నాయుడు, బూనేటి చాణక్య, గుంటూరు జిల్లా జైల్లో ఉన్న బాలాజీ కుమార్ యాదవ్, నవీన్ కృష్ణ, అనిల్ చోక్రా, రోణక్ కుమార్‌ను శుక్రవారం కోర్టులో హాజరుపరిచారు. వారికి రిమాండ్‌ను 30వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. బెయిల్‌పై ఉన్న పి.కృష్ణమోహన్ రెడ్డి, మాజీ ఐఏఎస్ అధికారి కె.ధనంజయ్‌రెడ్డి మాత్రం వాయిదాకు హాజరుకాలేకపోతున్నామని ఆబ్‌సెంట్ పిటిషన్ దాఖలు చేశారు.



# భారత సైన్యానికి ప్రధాని నరేంద్ర మోదీ సెల్యూట్..



క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 16, భారత సైన్యం అజేయమైన ధైర్యం, క్రమశిక్షణ, త్యాగాలను గౌరవించడానికి ప్రతి సంవత్సరం జనవరి 15న భారత సైనిక దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ సంవత్సరం, రాజస్థాన్ రాజధాని జైపూర్‌లో ఈ దినోత్సవాన్ని మొదటిసారిగా నిర్వహిస్తున్నారు. గొప్పగా ఆకట్టుకునే ఈ కార్యక్రమం రాజస్థాన్‌కు చారిత్రాత్మకమైనది. మరపురానిది. ఆర్మీ డే సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత సైన్యాన్ని ప్రశంసించారు. మన దేశాన్ని సురక్షితంగా ఉంచడంతో భారత సైన్యం సేవలు చిరస్మరణీయం అన్నారు. భారత సైన్యం మొదటి కమాండర్ ఇన్ చీఫ్ -- జనరల్ కె.ఎం.కరియప్ప సాధించిన విజయాలను ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు.

జనవరి 15, 1949, భారత సైనిక చరిత్రలో ఒక ముఖ్యమైన తేదీ. ఈ రోజున, లెఫ్టినెంట్ జనరల్ కె.ఎం. కరియప్ప స్వతంత్ర భారతదేశానికి మొదటి కమాండర్-ఇన్-చీఫ్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సంఘటన భారత సైన్యాన్ని వలసవాద ప్రభావం నుండి విముక్తి చేసి, స్వదేశీ నాయకత్వం, స్వావలంబన సైనిక సంప్రదాయానికి పునాది వేసింది. అప్పటి నుండి, సైనికుల త్యాగం, క్రమశిక్షణ, దేశభక్తిని గౌరవించడానికి జనవరి 15ని సైనిక దినోత్సవంగా జరుపుకుంటున్నారు. సైనిక దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా ఆర్మీ త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సైన్యం, ధైర్యసాహసాలకు, దృఢ సంకల్పానికి వందనం చేస్తున్నామని ప్రధాని అన్నారు. మన సైనికులు నిస్వార్థ సేవకు ప్రతీకగా నిలుస్తూ, కొన్నిసార్లు అత్యంత క్లిష్ట పరిస్థితులలో కూడా స్థిరమైన సంకల్పంతో దేశాన్ని కాపాడుతున్నారు. వారి కర్తవ్య నిబద్ధత దేశవ్యాప్తంగా విశ్వాసాన్ని, కృతజ్ఞతను ప్రేరేపిస్తుంది. విధి నిర్వహణలో తమ ప్రాణాలను అర్పించిన వారికి ప్రగాఢ గౌరవంతో నివాళులర్పిస్తున్నామని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

భారత సైన్యం కేవలం సైనిక శక్తి మాత్రమే కాదు, భారతదేశ సార్వభౌమత్వం, ఐక్యత, సమగ్రతకు సజీవ చిహ్నం. దేశ సరిహద్దులను రక్షించడం నుండి విపత్తు నిర్వహణ, శాంతి పరిరక్షణ, దేశ నిర్మాణం వరకు, భారత సైన్యం పాత్ర బహుముఖంగా, అద్భుతంగా ఉంది. భారతదేశ చరిత్ర శౌర్యం, త్యాగం, జాతీయ రక్షణ అసమానమైన గాథలతో నిండి ఉంది. ప్రతి భారతీయుడు గర్వించదగ్గ అనేక యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగాయి. దాని చరిత్ర అంతటా, భారతదేశం ఎప్పుడూ "వాసుదేవ్ కుటుంబకం", శాంతి, అహింస సూత్రానికి కట్టుబడి ఉంది. అయితే, దేశ సార్వభౌమాధికారం, గౌరవం, భద్రతకు ముప్పు వాటిల్లినప్పుడల్లా, భారత దళాలు అజేయమైన ధైర్యం సాహసాలు ప్రదర్శిస్తూ, వ్యూహం, త్యాగం ద్వారా విజయం సాధించాయి. ప్రతి భారతీయుడు ఈ యుద్ధాలు, వ్యూహాత్మక ప్రచారాల గురించి గర్విస్తాడు. భారతదేశంలో మనం గర్వించదగ్గ యుద్ధాలలో, 1857 తిరుగుబాటు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారతదేశం మొట్టమొదటి వ్యవస్థీకృత ప్రజా తిరుగుబాటు. రాణి లక్ష్మీ బాయి, మంగళ్ పాండే, తాత్యా తోపే, బహదూర్ షా జాఫర్ వంటి వీరులు దేశంలో స్వేచ్ఛా జ్వాలను రగిలించారు. ఈ పోరాటం విజయవంతం కాకపోయినా, అది భారతదేశ స్వాతంత్ర్యానికి పునాది వేసింది. స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే, పాకిస్తాన్ కాశ్మీర్‌ను ఆక్రమించింది. భారత సైన్యం శ్రీనగర్‌ను రక్షించడం ద్వారా కాశ్మీర్‌లో ఎక్కువ భాగాన్ని రక్షించుకోవడం ద్వారా అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించింది. ఇది భారత సైన్యం వృత్తిపరమైన సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేసింది. 1962లో, పరిస్థితి కష్టంగా ఉంది. వనరులు పరిమితంగా ఉన్నాయి, అయినప్పటికీ హిమాలయాల శిఖరాల వద్ద చైనాపై భారత సైనికులు అజేయమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. రెజాంగ్ లా వంటి యుద్ధాలు నేటికీ త్యాగాలకు ఉదాహరణలుగా నిలిచాయి. 1965 ఇండో-పాక్ యుద్ధంలో, భారతదేశం తన శక్తినంతా ఉపయోగించి పాకిస్తాన్ దండయాత్రను తిప్పికొట్టింది. లాహోర్ ఫ్రంట్, అసల్ ఉత్తర్, ఫిల్లోరా యుద్ధాలలో భారత సైన్యం తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది. 1971 ఇండో-పాక్ (బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం)లో భారతదేశం గొప్ప సైనిక విజయం. కేవలం 13 రోజుల్లో, పాకిస్తాన్ సైన్యం లొంగిపోయింది. బంగ్లాదేశ్ అనే కొత్త దేశంగా అవతరించింది. 90,000 మందికి పైగా పాకిస్తాన్ సైనికులు భారత సైన్యానికి లొంగిపోవడం ప్రపంచ చరిత్రలో అసమానమైనది.

అదేవిధంగా, 1999 కార్గిల్ యుద్ధం చాలా కష్టం. పాకిస్తాన్ చొరబాటుదారులను హిమాలయ శిఖరాలు, ఎత్తైన ప్రదేశాల నుండి తరిమికొట్టింది. కెప్టెన్ విక్రమ్ బాత్రా, లెఫ్టినెంట్ మనోజ్ పాండే, గ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్ వంటి వీరులు అత్యున్నత త్యాగం చేశారు. భారతదేశం కార్గిల్ శిఖరాలన్నింటిపై త్రివర్ణ పతాకాన్ని తిరిగి ఎగురవేసింది. కాశ్మీర్‌లో ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం సరిహద్దు వెంబడి సర్జికల్ స్ట్రైక్ (2016) నిర్వహించి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఇది భారతదేశ కొత్త భద్రతా విధానం, సాహసోపేతమైన నిర్ణయం తీసుకోవడానికి చిహ్నంగా మారింది. ఇంకా, పుల్వామా దాడి తర్వాత, భారత వైమానిక దళం పాకిస్తాన్ లోపల బాలాకోట్ వైమానిక దాడి (2019) నిర్వహించి ఉగ్రవాద శిక్షణా శిబిరాలను నాశనం చేసింది. ఈ చర్య భారతదేశ సైనిక, వ్యూహాత్మక సామర్థ్యాల గురించి ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని పంపింది. ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ భారత ఆర్మీ సత్తా ఏంటో ప్రపంచానికి స్పష్టంగా తెలిసిపోయింది.

భారతదేశ సైనిక సంప్రదాయం ధైర్యవంతులైన సైనికులకే పరిమితం కాదు. మన గొప్ప సైన్యాధ్యక్షులలో చాలామంది దేశ సాయుధ దళాలకు నాయకత్వం వహించారు. వారి వ్యూహం, ధైర్యం, దేశభక్తి భారతదేశం గర్వించదగ్గది. భారతదేశ సైనిక దళాల అధిపతులలో మొదటి సైనిక దళాల అధిపతి (1949) అయిన జనరల్ కె.ఎం. కరియప్ప నేటికీ సైన్యానికి ఆదర్శంగా నిలిచారు. ఆయనతో పాటు, జనరల్ కె. సుందర్‌జీ, ఫీల్డ్ మార్షల్ సామ్ మానెక్‌షా, జనరల్ వి.ఎన్. శర్మ, జనరల్ దీపక్ కపూర్, జనరల్ బిపిన్ రావత్ పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. వీరితో పాటు, భారత వైమానిక దళం ప్రముఖ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జన్ సింగ్, భారత నావికాదళానికి గర్వకారణమైన అడ్మిరల్ ఆర్.డి. కటారి పేర్లు కూడా ప్రముఖంగా వినిపిస్తాయి. ఈ ప్రముఖ ఆర్మీ చీఫ్‌లు యుద్ధాలు చేయడమే కాకుండా భారత సైన్యాన్ని పునర్నిర్మించారు. జాతీయ భద్రతను బలోపేతం చేశారు. ప్రపంచ వేదికపై భారతదేశ ఆత్మగౌరవాన్ని పెంచారు. వారి నైపుణ్యం కలిగిన నాయకత్వం, త్యాగం, దార్శనికత రాబోయే తరాలకు ప్రేరణగా నిలుస్తాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, భారతదేశం రక్షణ రంగంలో చారిత్రాత్మక పరివర్తనను చూసింది. ఆయన నాయకత్వంలో, "స్వయం-నిర్భర భారతదేశం" అనే దార్శనికత కింద, భారత సైన్యం, నావికాదళం, వైమానిక దళాన్ని స్వదేశీ, ఆధునిక మరియు సమర్థులుగా మార్చడానికి అనేక అద్భుతమైన, దూరదృష్టి ప్రయత్నాలు జరిగాయి. 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత, రక్షణ ఉత్పత్తిని జాతీయ ప్రాధాన్యతగా మార్చారు. భారతదేశాన్ని ఆయుధ దిగుమతిదారు నుండి ఆయుధ తయారీదారుగా మార్చాలని భారత ప్రభుత్వం స్పష్టంగా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దార్శనికత భారతదేశ రక్షణ రంగాన్ని "మేక్ ఇన్ ఇండియా"కి కీలక స్తంభంగా మార్చింది. దేశంలో మొదటిసారిగా, ఐదు కంటే ఎక్కువ ప్రతికూల దిగుమతి జాబితాలు జారీ చేశారు. వందలాది ఆయుధాలు, ప్లాట్‌ఫారమ్‌లు, విడి భాగాల దిగుమతిని నిషేధించారు. సైన్యం స్వదేశీ ప్రత్యామ్నాయాలను స్వీకరించాల్సి వచ్చింది. ఇది రక్షణ రంగంలో దేశీయ పరిశ్రమకు గణనీయమైన అవకాశాలను అందిస్తుంది. రక్షణ బడ్జెట్‌లో ఎక్కువ భాగం భారతీయ కంపెనీల నుండి సేకరణ కోసం కేటాయించింది. స్టార్టప్‌లు రక్షణ ఉత్పత్తిలోకి ప్రవేశించడానికి ప్రోత్సహించారు. మూలధన సేకరణలో 75 శాతం వరకు భారత వనరుల నుండి వస్తున్నాయి. ఇ=ఇాకి మునుపటి కంటే ఎక్కువ స్వాతంత్ర్యం, నిధులు, లక్ష్యాలు ఇవ్వడం జరిగింది. తేజస్ యుద్ధ విమానాలు, ఆకాశ్, బ్రహ్మోస్, నాగ్ క్షిపణులు, అత్యాధునిక రాడార్, ఎలక్ట్రానిక్ యుద్ధ వ్యవస్థలను స్వదేశీంగా అభివృద్ధి చేశారు. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను పోటీతత్వంతో కూడిన వ్యవస్థలుగా కార్పొరేట్ చేశారు. మొదటిసారిగా, ప్రైవేట్ కంపెనీలు పెద్ద ఎత్తున రక్షణ ఉత్పత్తిలో పాల్గొన్నాయి. టాటా, లార్సెన్ & టూబ్రో, భారత్ ఫోర్జ్ వంటి కంపెనీలు పాల్గొన్నాయి. ఐడెక్స్ పథకం కింద రక్షణలో కొత్త ఆవిష్కరణలు చేసే అవకాశాన్ని స్టార్టప్‌లకు అందించడం వల్ల సైన్యానికి యువ సాంకేతికత వచ్చింది.

2014 కి ముందు, భారతదేశ రక్షణ ఎగుమతులు చాలా తక్కువగా ఉండేవి. ఇప్పుడు, భారతదేశం 80 కంటే ఎక్కువ దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తుంది. దేశం రూ. 50,000 కోట్లకు పైగా ఎగుమతి లక్ష్యాన్ని నిర్దేశించింది. బ్రహ్మోస్, హెలికాప్టర్లు, పెట్రోల్ బోట్లు, మందుగుండు సామగ్రి, ఇతర వస్తువులను కూడా ఎగుమతి చేశారు.


ఇంకా, సైనికుల భద్రత, విశ్వాసం చాలా రెట్లు పెరిగాయి. మోదీ ప్రభుత్వ దృఢమైన విధానాలు సర్జికల్ స్ట్రైక్స్, వైమానిక దాడులను సాధ్యం చేశాయి. ఉగ్రవాదంపై భారతదేశం జీరో-టాలరెన్స్ విధానం భారతదేశం ఇప్పుడు తన స్వంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యం కలిగి ఉండటమే కాకుండా స్వావలంబన కూడా కలిగి ఉందని ప్రపంచానికి సందేశాన్ని పంపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, స్వావలంబన భారతదేశానికి కేవలం నినాదంగా మాత్రమే కాకుండా, ఒక విధానం, బడ్జెట్, గ్రౌండ్ రియాలిటీగా కూడా మారింది. నేడు, భారత సైన్యం బలంగా ఉండటమే కాకుండా, స్వదేశీ, ఆధునిక, ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడుతోంది. స్వావలంబన సైన్యం, సురక్షిత భారతదేశం అనే నినాదం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశానికి చేసిన గొప్ప వ్యూహాత్మక సహకారాలలో ఒకటి.

రాజస్థాన్ భూమి శౌర్యం, ఆత్మగౌరవం, త్యాగాలకు చిహ్నంగా నిలిచింది. రాజ్‌పుత్ శౌర్యం, సరిహద్దు ప్రాంతాలలో సైనికుల గణనీయమైన భాగస్వామ్యం, ప్రతి గ్రామం నుండి సైన్యంలో సేవలందించే సంప్రదాయం ఈ రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చేస్తాయి. ఈ వీరుల రాష్ట్ర రాజధాని జైపూర్‌లో ఆర్మీ దినోత్సవాన్ని జరుపుకోవాలనే నిర్ణయం ఈ చారిత్రాత్మక రాష్ట్రాన్ని గౌరవించడం, సైన్యం, సామాన్య ప్రజల మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగు. ప్రధాన ఆర్మీ దినోత్సవ కార్యక్రమాలు సాధారణంగా ఢిల్లీలో లేదా సైనిక కంటోన్మెంట్‌లలో నిర్వహించడం జరుగుతుంది. కానీ జైపూర్‌లో జరిగిన మొదటి కార్యక్రమం సైన్యం కొత్త విధానాన్ని ప్రతిబింబిస్తుంది. దీని ద్వారా భారత సైన్యం దేశ సాంస్కృతిక, చారిత్రక నగరాలతో అనుసంధానించడం ద్వారా తన విస్తరణను బలోపేతం చేస్తోంది. జైపూర్‌లో జరిగిన వేడుక సైన్యం దాని సరిహద్దులకే పరిమితం కాదని, సమాజంలోని ప్రతి విభాగానికి లోతుగా అనుసంధానించిన గర్వించదగిన సంస్థ అని నిరూపించింది. జైపూర్‌లోని పింక్ సిటీలో ఆర్మీ దినోత్సవం సందర్భంగా మొదటిసారిగా జరుగుతున్న ఈ గ్రాండ్ కవాతు ప్రజలకు ప్రధాన ఆకర్షణగా ఉంటుంది. ఈ వేడుకలో వివిధ సైనిక దళాలు క్రమశిక్షణ, అంకితభావం, ఏకరూపతను అద్భుతంగా ప్రదర్శిస్తాయి. సైనికుల సమకాలీకరణ కవాతు, సైనిక వందనం, సాంప్రదాయ సైనిక కవాతు ప్రేక్షకులలో గర్వభావాన్ని రేకెత్తిస్తాయి. అంతేకాకుండా, ఆధునిక ఆయుధ వ్యవస్థలు, సాయుధ వాహనాలు, కమ్యూనికేషన్ పరికరాల ప్రదర్శన మన భారత సైన్యం నిరంతరం సాంకేతికంగా అభివృద్ధి చెందుతోందని, భవిష్యత్తు సవాళ్లకు పూర్తిగా సిద్ధంగా ఉందని నిరూపిస్తుంది.

ఆర్మీ దినోత్సవ వేడుకలలో అత్యంత భావోద్వేగ అంశం అమరవీరులకు నివాళి అర్పించడం. దేశ రక్షణలో తమ ప్రాణాలను త్యాగం చేసిన ధైర్య సైనికుల గౌరవార్థం, పుష్పగుచ్ఛాలు ఉంచి, రెండు నిమిషాలు మౌనం పాటించడం జరుగుతుంది. దేశానికి లెక్కలేనన్ని ధైర్య కుమారులను అందించిన రాజస్థాన్‌లో ఈ గొప్ప కార్యక్రమం, నివాళి మరింత అర్థవంతంగా ఉంటుంది. సైనికుల త్యాగం, అంకితభావం ద్వారానే దేశ స్వాతంత్ర్యం, భద్రత సాధ్యమని ఈ క్షణం ప్రతి పౌరుడికి గుర్తు చేస్తుంది. కవాతు సైనిక శక్తి ప్రదర్శనకే పరిమితం కాదు, భారతీయ సంస్కృతి, జానపద సంప్రదాయాల అందమైన, ఆకర్షణీయమైన సంగ్రహావలోకనం కూడా ప్రదర్శిస్తుంది. కవాతు సైనిక బ్యాండ్ దేశభక్తి గీతాలు, రాజస్థానీ జానపద పాటలతో సాగనుంది.

# 17, 18 తేదీల్లో బెంగాల్‌లో మోదీ పర్యటన

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 16, కోల్‌కతా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 17,18 తేదీల్లో పశ్చిమబెంగాల్లో పర్యటించనున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు రాజకీయ ర్యాలీల్లోనూ పాల్గొంటారు. ఎన్నికల జాబితా ఎస్ఐఆర్ ప్రక్రియ, టీఎంసీ రాజకీయ కన్సల్టెన్సీ ఐ-ప్యాక్‌పై ఇటీవల జరిగిన ఈడీ దాడులతో బెంగాల్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది. షెడ్యూల్ ప్రకారం.. మైనారిటీల ఆధిపత్యం ఉన్న మాల్డాలో ఈనెల 17న జరిగే బహిరంగ ర్యాలీలో మోదీ పాల్గొంటారు. సింగూర్‌లో జరిగే మరో ర్యాలీకి కూడా హాజరవుతారు. శనివారం సాయంత్రం మాల్డాకు ప్రధాని చేరుకుంటారని, తొలుత ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ఆ తర్వాత సమీప గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే పబ్లిక్ ర్యాలీలో పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర నేత ఒకరు తెలిపారు. ఆదివారం నాడు మరలా బెంగాల్ వచ్చి హుగ్లీలోని సింగూర్‌లో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని, ఆ వెంటనే పబ్లిక్ ర్యాలీకి హాజరవుతారని చెప్పారు. ఆ రాత్రి కోల్‌కతాలోనే బస చేస్తారా అనేది మాత్రం వెల్లడించలేదు. పీఐబీ ప్రకటన ప్రకారం.. ప్రధాని జనవరి 17వ తేదీ మధ్యాహ్నం 12:45 గంటలకు మాల్డా చేరుకుంటారు. హౌరా-గౌహతి మధ్య నడిచే తొలి వందేభారత్ స్లీపర్ ట్రైన్‌ను పచ్చజెండా ఊపి ప్రారంభిస్తారు. ఆదివారం నాడు హుగ్లీ జిల్లాలో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభం, శంకుస్థాపనలు



చేస్తారు. ఎస్ఐఆర్ పేరుతో సాధారణ పౌరులను బీజేపీ, ఎన్నికల కమిషన్ వేధిస్తోందని.. దీనికి బ్యాలెట్ బాక్స్ వద్దే ప్రజలు గట్టి గుణపాఠం చెప్పాలని అధికార టీఎంసీ కొద్దిరోజులుగా విమర్శలు గుప్పిస్తోంది. అయితే.. ఈ వాదనలను బీజేపీ తోసిపుచ్చుతోంది. అక్రమ వలసదారులు, రోహింగ్యాలను ఓటర్ల జాబితా నుంచి తొలగించేందుకు ఎస్ఐఆర్ తప్పనిసరని, గణనీయంగా తమ ఓటు బ్యాంకు కోల్పోతుందనే అక్కసుతోనే టీఎంసీ తప్పుడు ఆరోపణలను చేస్తోందని చెబుతోంది.

## నగదు అక్రమ చలామణి కేసులో మెహుల్ చోక్సీ కుమారుడు రోహన్ చోక్సీ: ఈడీ

క్రైం కౌంటర్ న్యూస్ జనవరి 16, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌కు వేల కోట్ల రూపాయలు మోసం చేసిన మెహుల్ చోక్సీ మనీలాండరింగ్ కేసులో అతడి కుమారుడు రోహన్ చోక్సీ పాత్ర ఉందని ఈడీ వెల్లడించింది. మెహుల్ డైరెక్టర్‌గా ఉన్న లస్టర్ ఇండస్ట్రీస్‌లో రోహన్‌కు 99.99 శాతం వాటా ఉందని, కంపెనీ నిధులను విదేశాలకు మళ్లించారని తెలిపింది. నగదు అక్రమ చలామణిలో రోహన్ చురుకుగా పాల్గొన్నట్లు ఆధారాలున్నాయని పేర్కొంది. అతడి ఆస్తులను అటాచ్ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు, అవసరమైతే కుటుంబసభ్యులను కూడా విచారిస్తామని ఈడీ స్పష్టం చేసింది.

## 20న బీజేపీ జాతీయ అధ్యక్షుడి ప్రకటన..

## నితిన్ నబీన్ ఎన్నికకు మార్గం సుగమం



న్యూఢిల్లీ: పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడిని ఈనెల 20న ప్రకటించనున్నట్లు భారతీయ జనతా పార్టీ శుక్రవారంనాడు ప్రకటించింది. ఇందుకోసం షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. ఆ ప్రకారం జనవరి 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య నామినేషన్ల దాఖలు ఉంటుందని బీజేపీ జాతీయ రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ తెలిపారు. అదేరోజు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల లోపు నామినేషన్ల ఉపసంహరణకు గడువు నిర్ణయించారు. నామినేషన్ల స్క్రూటినీ కూడా మధ్యాహ్నం 4 నుంచి 5 గంటల మధ్య జరుగుతుంది. పోలింగ్ అనివార్యమైతే జనవరి 20న ఎన్నికలు నిర్వహించి కొత్త అధ్యక్షుడి ఎన్నికను ప్రకటిస్తామని లక్ష్మణ్ తెలిపారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నారు.

నబీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశం

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, బీజేపీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు నితిన్ నబీన్ ఏకగ్రీవంగా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యే అవకాశాలున్నాయి. నబీన్ అభ్యర్థిత్వాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా తదితర అగ్రనేతలు బలపరుస్తున్నారు. మొత్తం 5,708 ఓటర్లు (సభ్యులు) బీజేపీ అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ 5 రాష్ట్రాల నుంచి కనీసం 5 సెట్లు సమర్పించాల్సి ఉంటుంది. ఒక్కో సెట్‌లోనూ 20 మంది ప్రపోజర్లు ఉంటారు. నామినేషన్ల ప్రక్రియకు మోదీ, అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా హాజరుకానున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సైతం పాల్గొంటారు. 30 రాష్ట్రాల్లో ఇప్పటికే బీజేపీ సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి.

# సినిమా



## అభిమానులను మోసం చేశావ్ ఉదయ్..

ఉదయ్ కిరణ్ గురించి చెప్పేది ఏముంది..? పక్కింటి అబ్బాయిలా అనిపించే రూపం.. ముఖంలో తెలియని అమాయకత్వం. అప్పట్లో వరుస లవ్ స్టోరీ హిట్స్ ఇచ్చిన ఉదయ్ అంటే అమ్మాయిలు పడి చనిపోయారు. కానీ ఆ తర్వాత కాలంలో అతను చేసిన సినిమాలు వరసగా పరాజయం అయ్యాయి. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడులకు లోనైన ఉదయ్.. ఆత్మహత్య చేసుకుని ఈ లోకాన్ని వీడారు. అప్పట్లో దిల్ కబడ్డీ మూవీ విడుదల సందర్భంగా మీడియా ముందుకు వచ్చిన ఉదయ్.. తన మనసులోని భావాలను పంచుకున్నారు.కెరీర్‌లో గ్యాప్స్ రావడానికి గల కారణాలను వివరిస్తూ, అదృష్టం కలిసి వచ్చి, అనుకూలమైన పరిస్థితులు ఉంటేనే మంచి కథలు వరుసగా వస్తాయని పేర్కొన్నారు. తన ప్రారంభ కెరీర్ లో మంచి కథలను ఎంపిక చేసుకునే అవకాశం లభించిందని, అది తన అదృష్టమని ఆయన గుర్తు చేసుకున్నారు. ఒకప్పుడు చిత్రం వంటి సంచలనాత్మక చిత్రాలతో తెలుగు సినిమాలో ఒక తరం యువతకు ఆరాధ్య తారగా వెలుగొందిన ఉదయ్ కిరణ్, టాలీవుడ్‌లో తదుపరి పెద్ద స్టార్‌గా పేరు పొందారు. కొన్ని పరాజయాలు, పుకార్లు తన కెరీర్‌ను ప్రభావితం చేశాయని వివరించారు. తమిళ సినీ పరిశ్రమలో తన అనుభవాల గురించి మాట్లాడుతూ, అక్కడ చాలా స్క్రిప్ట్‌లు విన్నానని, మూడు సినిమాలు చేశానని తెలిపారు. అయితే, అక్కడ ఒక్క కమర్షియల్ విజయాన్ని కూడా అందించలేకపోయానని నిజాయితీగా అంగీకరించారు. భవిష్యత్తులో మరిన్ని మంచి సినిమాలు చేస్తానని అప్పట్లో ఆశాభావం వ్యక్తం చేశాడు ఉదయ్. తనపై ఉన్న ప్రశంసలు, విమర్శల గురించి ప్రస్తావిస్తూ, తన పట్ల ఇష్టపడేవారు, ఇష్టపడనివారు, విమర్శించేవారు, అభినందించేవారు ఉంటారని, ఇదంతా బ్యాక్‌గ్రౌండ్‌లో జరిగే ప్రక్రియ అని అన్నారు. తనపై ఉన్న అనేక విషయాలు, పుకార్లకు తాను ఎప్పుడూ వివరణ ఇవ్వడానికి ప్రయత్నించలేదని ఉదయ్ కిరణ్ స్పష్టం చేశారు. ఎందుకంటే, ఎంతమందికి వివరణ ఇస్తామని ఆయన ప్రశ్నించారు. ఇది తన స్వభావమని, మాట్లాడటం, వివరణలు ఇవ్వడం తన పద్ధతి కాదని ఆయన పేర్కొన్నారు. ప్రేక్షకులు సినిమాకు వచ్చేది వినోదం కోసమేనని, పాత్రలు దుఃఖిస్తున్నా కూడా వారికి వినోదం లభించాలని అన్నారు. ఆఫీసు టెన్షన్లు లేదా ఇతర ఒత్తిళ్లతో వచ్చే ప్రేక్షకులకు చివరకు మంచి వినోదం అందించడమే లక్ష్యమని చెప్పుకొచ్చారు. ప్రేక్షకులను కథలో లీనం చేసి, వారిని భావోద్వేగాలకు గురి చేయడమే మంచి కథ బలం అని ఉదయ్ కిరణ్ వివరించారు. తన అభిమాన బలం చెక్కుచెదరకుండా ఉందని, ఒక ఫీనిక్స్ పక్షిలా తిరిగి లేచి వస్తానని తన అభిమానులకు ఉదయ్ కిరణ్ హామీ ఇచ్చారు.






## టమాటాలు ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే..

టమోటాలు లేకుండా వంట చేయడం ఎవరికీ సాధ్యం కాదు. చట్నీ నుంచి సాంబార్ వరకు ప్రతి వంటకానికి టమోటాలు అవసరం. అందుకే మనం మార్కెట్ నుంచి కాస్త ఎక్కువ మొత్తంలో టమోటాలు కొని నేరుగా ఫ్రిజ్‌లో ఉంచుతాం. ఈ విధంగా రిఫ్రిజిరేటర్‌లో టమోటాలు నిల్వ చేయడం వల్ల వాటి రుచి మారడమే కాకుండా ఆరోగ్యానికి కూడా హానికరం అని నిపుణులు హెచ్చరించారు. కాబట్టి టమోటాలు చెడిపోకుండా ఎలా సరిగ్గా నిల్వ చేయాలో ఇక్కడ తెలుసుకుందాం..

బాగా పండిన టమోటాలను ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చు. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం వాటిని ఐదు రోజుల కంటే ఎక్కువ నిల్వ చేయకూడదట. అతి శీతల ఉష్ణోగ్రతలు టమోటాలలో కణ నిర్మాణాన్ని దెబ్బతీస్తాయి. దీనివల్ల వాటి నాణ్యత తగ్గుతుంది. కాబట్టి మీరు వాటిని రెండు లేదా మూడు రోజుల్లో ఉపయోగించుకుంటే మంచిది. ఫ్రిజ్‌లో ఉంచవచ్చు లేదంటే వాటిని బయట గది ఉష్ణోగ్రత వద్ద ఉంచడం మంచిది. ఈ విధంగా మీరు టమోటాల పూర్తి ప్రయోజనాలను పొందవచ్చు.

టమాటాలను వారం కంటే ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచితే ఏమవుతుంది?

సాధారణంగా టమోటాలను ఒక వారం కంటే ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచితే, అవి బయటి వైపు బాగా కనిపించవచ్చు కానీ లోపల కుళ్ళిపోవడం ప్రారంభించవచ్చు. వంటలో ఇటువంటి టమోటాలను ఉపయోగించడం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. రిఫ్రిజిరేటర్‌లో అధిక తేమ వల్ల టమోటాలు మనకు తెలియకుండానే చెడిపోతాయి. ఇటువంటి టమోటాలు తినడం వల్ల అనారోగ్యం, వాంతులు, విరేచనాలు వస్తాయి. రోగనిరోధక శక్తి బలహీనపడటం, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. మీరు టమోటాలను తాజాగా ఉంచుకోవాలనుకుంటే వాటిని కొన్న వెంటనే కొన్ని రోజుల్లోనే ఉపయోగించడానికి ప్రయత్నించండి. ఫ్రిజ్‌లో నిల్వ చేసినప్పటికీ కూరగాయల కోసం కేటాయించిన డ్రాయర్‌లో ఉంచండి. టమాట లోపల నల్లటి మచ్చలు, దుర్వాసన ఉన్న టమోటాలను ఉపయోగించవద్దు.



## పేగులు సర్ఫ్ వేసి కడిగినట్లు క్లీన్ అవుతాయ్..

ఆముదం నూనెలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి.. ఆముదం నూనె (ఝుర్‌శీతీ శీఱశ్రీ) ను శతాబ్దాలుగా గృహ నివారణలలో ఉపయోగిస్తుంటారు. ఇది చర్మం, జుట్టు, జీర్ణ సమస్యలకు ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. ఆముదంలోని పోషకాలు శరీరంపై వివిధ ప్రభావాలను చూపుతాయి. అందుకే చాలా మంది దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటారు. ఆముదం గింజల నుండి తీసే నూనె.. మాయిశ్చరైజింగ్, యాంటీ-ఇన్ఫ్లమ్మేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ముఖ్యంగా పేగు సమస్యలకు ఇది తరచుగా ప్రస్తావించబడుతుంది. శరీరం నుండి వ్యర్థాలను తొలగించడంలో పేగులు కీలక పాత్ర పోషిస్తాయి. వాటి సరైన పనితీరు చాలా ముఖ్యం. పేగు పనితీరు ప్రభావితమైనప్పుడు, మలబద్ధకం, గ్యాస్, కడుపులో బరువు పెరగడం వంటి సమస్యలు సంభవించవచ్చు. అటువంటి పరిస్థితులలో, చాలా మంది గృహ నివారణగా ఆముదం నూనెను ఆశ్రయిస్తారు.

అయితే, ఆముదం ప్రభావాలు వ్యక్తి నుండి వ్యక్తికి మారవు.. తప్పుడు మోతాదును ఉపయోగించడం లేదా సరైన జ్ఞానం లేకుండా ఉపయోగించడం వల్ల సమస్యలు తలెత్తవచ్చు. అందువల్ల, దానిని ఉపయోగించే ముందు వెళ్లే ముందు ఆముదం -- ప్రేగుల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడం ముఖ్యం . ఆముదం నిజంగా ప్రేగులను శుభ్రపరుస్తుందా.. లేదా..? ఎంత మోతాదు సముచితము..? అనే వివరాలను తెలుసుకుందాం..

ఆముదం నిజంగా పేగులను శుభ్రపరుస్తుందా?..

ఢిల్లీ ప్రభుత్వ ప్రధాన ఆయుర్వేద అధికారి డాక్టర్ ఆర్.పి. పరాశర్ వివరిస్తూ.. ఆముదంలో ప్రధానంగా రిసినోలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ప్రభావితం చేస్తుంది. ఈ మూలకం పేగు కండరాలను సక్రియం చేయడానికి సహాయపడుతుంది.. ఇది ప్రేగు కదలికను వేగవంతం చేస్తుంది. ఆముదం తీసుకోవడం వల్ల ప్రేగు కదలిక పెరుగుతుంది.. అంతేకాకుండా.. కదలికలు సులభతరం అవుతాయి.అదనంగా, దీనిలో ఉండే కొవ్వు ఆమ్లాలు జీర్ణ రసాలను సక్రియం చేస్తాయి. ఇది జీర్ణవ్యవస్థ ద్వారా ఆహారాన్ని తరలించడానికి సహాయపడుతుంది. అందుకే కొంతమంది దీనిని మలబద్ధకం కోసం ఉపయోగిస్తారు. అయితే, దీని ప్రభావాలు క్రమంగా కాకుండా సాపేక్షంగా వేగంగా ఉంటాయి. కాబట్టి మోతాదు, సరైన పద్ధతిని గుర్తుంచుకోవడం ముఖ్యం. సలహా లేకుండా అధిక మొత్తంలో తీసుకోవడం వల్ల కడుపు తిమ్మిరి లేదా బలహీనత కూడా సంభవించవచ్చు.

ఏ సమస్యలలో ఆముదం ప్రయోజనకరంగా ఉంటుంది?

ఆముదం నూనెను ప్రధానంగా మలబద్ధకం చికిత్సకు ఉపయోగిస్తారు. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, ఉదర భారాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని కూడా చెబుతారు. కొంతమందికి ఇది గ్యాస్, ఉబ్బరం నుండి ఉపశమనం కలిగించడంలో కూడా సహాయపడుతుంది.

కీళ్ల నొప్పులు, చర్మం పొడిబారడానికి కూడా దీనిని స్థానికంగా ఉపయోగిస్తారు. జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడానికి, నెత్తిమీద పోషణను అందించడానికి కూడా ఆముదం నూనె ప్రసిద్ధి చెందింది. అయితే, దీని ప్రభావం వ్యక్తి నుండి వ్యక్తికి మారుతుంది.. దీర్ఘకాలిక ఉపయోగం సిఫార్సు చేయబడదు.

ఆముదం నూనె ఉపయోగాలు.. జాగ్రత్తల గురించి తెలుసుకోండి..

పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోండి

ఖాళీ కడుపుతో తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించండి.

## టాప్ 5 లిస్ట్ చూస్తే షాకే..

భారత క్రికెట్ ప్రపంచంలో ఎందరో దిగ్గజాలు తమ బ్యాటింగ్‌తో రికార్డులు సృష్టించారు. అయితే కొన్నిసార్లు వ్యక్తిగత స్కోర్లు భారీగా ఉన్నప్పటికీ, జట్టుకు విజయం దక్కదు. వన్డే క్రికెట్ చరిత్రలో టీమ్ ఇండియా ఓటమి పాలైన మ్యాచ్‌ల్లో అత్యధిక శతకాలు నమోదు చేసిన భారత ఆటగాళ్ల వివరాలు ఇక్కడ ఉన్నాయి.

క్రికెట్ దేవుడు సచిన్ టెండూల్కర్ ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్నారు. సచిన్ తన సుదీర్ఘ వన్డే కెరీర్‌లో మొత్తం 49 సెంచరీలు సాధించారు. అయితే, ఇందులో 14 సెంచరీలు భారత్ ఓడిపోయిన మ్యాచ్‌ల్లోనే నమోదయ్యాయి. సచిన్ ఒంటరి పోరాటం చేసినా, ఇతర ఆటగాళ్ల సహకారం లేక టీమ్ ఇండియా ఓడిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.ప్రస్తుత రన్ మెషీన్ విరాట్ కోహ్లీ ఈ లిస్ట్‌లో రెండో స్థానంలో ఉన్నారు. వన్డేల్లో అత్యధికంగా 50కి పైగా శతకాలు బాదిన రికార్డు కోహ్లీ పేరిట ఉంది. మొత్తం 53 వన్డే సెంచరీలలో, 8 శతకాలు భారత్ ఓటమి చెందినప్పుడు వచ్చాయి. కోహ్లీ క్రీజులో ఉన్నంతసేపు గెలుపుపై ఆశలు ఉన్నా, కొన్నిసార్లు ఫలితం భారత్‌కు అనుకూలంగా రాలేదు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఈ జాబితాలో మూడో స్థానంలో నిలిచారు. హిట్ మ్యాన్ తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకు 33 సెంచరీలు సాధించారు. రోహిత్ సెంచరీ చేస్తే భారత్ గెలుస్తుందనే నమ్మకం ఉన్నా, 7 సార్లు మాత్రం ఆయన సెంచరీ చేసినా భారత్ ఓటమిని చవిచూసింది.

4. శిఖర్ ధావన్, గంగూలీ, ద్రవిడ్: ఈ జాబితాలో నాలుగో స్థానాన్ని ముగ్గురు దిగ్గజాలు పంచుకుంటున్నారు. శిఖర్ ధావన్ (మొత్తం 17 సెంచరీలు), సౌరవ్ గంగూలీ (22 సెంచరీలు), రాహుల్ ద్రవిడ్ (12 సెంచరీలు) తమ కెరీర్‌లో టీమ్ ఇండియా ఓడిన మ్యాచ్‌ల్లో తలా 4 సెంచరీలు చేశారు.భారత వికెట్ కీపర్ బ్యాటర్ కెఎల్ రాహుల్ ఇటీవల ఈ ప్రత్యేక జాబితాలో చేరారు. రాహుల్ తన వన్డే కెరీర్‌లో ఇప్పటివరకు 8 సెంచరీలు చేయగా, అందులో 3 సెంచరీలు భారత్ ఓడిపోయిన మ్యాచ్‌ల్లోనే రావడం గమనార్హం. మిడిల్ ఆర్డర్‌లో రాహుల్ నిలకడగా ఆడుతున్నా, కొన్ని మ్యాచ్‌ల్లో జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయారు.

సెంచరీ అనేది ఒక ఆటగాడి ప్రతిభకు నిదర్శనం. అయితే క్రికెట్ అనేది టీమ్ గేమ్ కాబట్టి, వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు విజయం ముఖ్యం. అయినప్పటికీ, పైన పేర్కొన్న ఆటగాళ్లు తమ వంతు శ్రమించినా పరిస్థితులు అనుకూలించక టీమ్ ఇండియా ఓటమి పాలైంది. ఈ గణాంకాలు ఆయా ఆటగాళ్ల పోరాట పటిమను చాటిచెబుతాయి.



## 9 ఫోర్లు, 6 సిక్సర్లతో రోహిత్ బీభత్సం..

భారత్ వర్సెస్ న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఇప్పుడు క్లైమాక్స్‌కు చేరుకుంది. సిరీస్ విజేతను నిర్ణయించే ఆఖరి పోరు జనవరి 18, ఆదివారం నాడు ఇండోర్‌లోని హోల్కర్ స్టేడియంలో జరగనుంది. ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉండటంతో అందరి కళ్లు టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, 'హిట్‌మ్యాన్ల రోహిత్ శర్మపైనే ఉన్నాయి. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు పెద్ద స్కోర్లు చేయలేకపోయిన రోహిత్, ఇండోర్ గడ్డపై మాత్రం తన విశ్వరూపం చూపిస్తాడని గణాంకాలు చెబుతున్నాయి.

హోల్కర్‌లో హిట్‌మ్యాన్ హవా..

ఇండోర్ స్టేడియం అంటే రోహిత్ శర్మకు ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇక్కడి పిచ్ బ్యాటింగ్‌కు స్వర్గధామం, పైగా బౌండరీలు చిన్నవిగా ఉండటం రోహిత్ లాంటి పవర్ హిట్టర్‌కు కలిసిచ్చే అంశం. గతంలో న్యూజిలాండ్ ఇక్కడ ఆడినప్పుడు రోహిత్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు.

ఆ పాత జ్ఞాపకాలు..

జనవరి 24, 2023న ఇదే వేదికపై న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో రోహిత్ శర్మ విధ్వంసం సృష్టించాడు. కేవలం 85 బంతుల్లోనే 101 పరుగులతో అద్భుత సెంచరీ బాదాడు. ఆ ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 6 సిక్సర్లు ఉన్నాయి. కేవలం 41 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసిన రోహిత్, తర్వాతి 42 బంతుల్లోనే సెంచరీ మార్కును అందుకున్నాడు. ఆ మ్యాచ్‌లో శుభ్‌మన్ గిల్ (112) కూడా రాణించడంతో భారత్ 385 పరుగుల భారీ స్కోరు చేసి, 90 పరుగుల తేడాతో విజయం సాధించి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది.ప్రస్తుత ఫామ్ ఎలా ఉంది?

ప్రస్తుత సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన కొంచెం నిలకడగా ఉన్నప్పటికీ, భారీ ఇన్నింగ్స్‌లు రాలేదు. మొదటి రెండు వన్డేల్లో 26, 24 పరుగులు చేసి మంచి ఆరంభాలను పొందినప్పటికీ, వాటిని పెద్ద స్కోర్లుగా మలచలేకపోయాడు. అయితే, ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో నంబర్ 3లో ఉన్న రోహిత్ ఫామ్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

తన చివరి 7 అంతర్జాతీయ వన్డే ఇన్నింగ్స్‌ల్లో 4 సార్లు 50కి పైగా పరుగులు చేశాడు.

ఇటీవల జరిగిన విజయ్ హజారే ట్రోఫీ (2025-26)లో సిక్కింపై 155 పరుగులతో వీరవిహారం చేశాడు.

కివీస్ బౌలర్లకు సవాలే..

నిర్ణయాత్మక మ్యాచ్‌లో రోహిత్ ఫామ్‌లోకి వస్తే కివీస్ బౌలర్లను ఆపడం ఎవరి తరమూ కాదు. పవర్ ప్లేలోనే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడే రోహిత్, ఇండోర్ చిన్న మైదానంలో సిక్సర్ల వర్షం కురిపించడం ఖాయంగా కనిపిస్తోంది. తన ఫేవరెట్ స్టేడియంలో మరో సెంచరీతో భారత్‌కు సిరీస్ అందించాలని రోహిత్ పట్టుదలతో ఉన్నాడు.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com